రోడ్ల వెంబడే కోళ్ల వ్యర్థాలు

- నిబంధనలు పాటించని కోళ్ల ఫారాల నిర్వాహకులు
- చనిపోయిన కోళ్లు, వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నర్సాపురం రోడ్డు వెంట ఉన్న వ్యవసాయ భూముల్లో పడేసిన చనిపోయిన కోళ్లు

రాజాపేట : మండలంలోని పలు గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన కోళ్ల ఫారాల నిర్వాహ కులు నిబంధనలు పాటించడం లేదు. కోళ్ల ఫారాల నుంచి వెలువడే వ్యర్థాలను, చనిపోయిన కోళ్లను ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్న పట్టించుకునే నాథుడే లేడు. ఆయా కోళ్ల ఫారాలలో చనిపోయిన కోళ్లను రోడ్ల వెంబడి ఉన్న వ్యవసాయ పొలాల్లో, గ్రామాలకు సమీపంలోని చెట్ల పొదల్లో పడేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల వెంట పడేసిన కోళ్ల వ్యర్థాల నుంచి వచ్చే దుర్గంధంతో రోడ్డు వెంట ప్రయాణించేటప్పుడు కంపు కొడుతోందని ముక్కు మూసుకుని వాహనాలు నడపాల్సిన పరిస్థితి ఉందని పలువురు వాపోతున్నారు. కోళ్ల ఫారాల నుంచి వచ్చే దుర్వాసనతో చుట్టు పక్కల ఉన్న పొలాల్లో వ్యవసాయ పనులు చేయలేక పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జబ్బులు కూడా వచ్చే అవకాశం ఉందేమోనని భయాందోళన చెందుతున్నారు. కోళ్ల వ్యర్థాలను తిన్న వీధి కుక్కలు పిచ్చిగా ప్రవర్తిస్తున్నాయని మూగజీవాలపై దాడులు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు.

నిబంధనలు బేఖాతరు..

కోళ్ల ఫారాల యజమానులు నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఫారాల్లో చనిపోయిన కోళ్లను గుంత తీసి పాతేయడం లేదా కాల్చివేయాలని కానీ అవేమీ పట్టనట్లుగా ఇష్టారాజ్యంగా కోళ్ల ఫారాల యజమానులు వ్యవహరిస్తున్నారు. గతంలో కోళ్ల పెంపకాన్ని కోళ్ల ఫారాల యజమానులు సొంతంగా నిర్వహించే వారు కానీ ప్రస్తుతం కోళ్ల పెంపకం కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడంతో పరిస్థితి మారిపోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోళ్ల వ్యర్థాలను, చనిపోయిన కోళ్లను రోడ్ల పక్క పడేస్తున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



“ పౌల్ట్రీఫామ్‌లో చనిపోయిన కోళ్లను ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. దీంతో అవి కుళ్లి దుర్వాసన వస్తోంది. చనిపోయిన కోళ్లను తిన్న కుక్కలు పశువులపై దాడి చేస్తున్నాయి. రాత్రివేళల్లో వ్యవసాయ బావుల వద్దకు పోలేకపోతున్నాం. నిబంధనలు పాటించని కోళ్ల ఫారాలపై చర్య తీసుకోవాలని కోరుతున్నాం.

– రామిడి బాపిరెడ్డి, రైతు, నర్సాపురం

చర్య తీసుకోవాలి



“ కోళ్ల ఫారాల్లో చనిపోయిన కోళ్లను రోడ్ల వెంబడి వేస్తున్న వారిపై చర్య తీసుకోవాలి. రోడ్ల వెంబడి వేసిన చనిపోయిన కోళ్లను తినడానికి అలువాటు పడిన కుక్కలు జీవాలపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి. అధికారులు స్పందించి చనిపోయిన కోళ్లను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చూడాలని కోరుతున్నాం.

– సిద్దులు ,గొర్రెలకాపరి, కొండ్రెడ్డిచెర్వు

నిబంధనలు పాటించాలి



“ నిబంధలనల ప్రకారం పౌల్ట్రీఫామ్‌లో మృతిచెందిన కోళ్లను బహిరంగ ప్రదేశాల్లో, ఎక్కడ పడితే అక్కడ పడేయొద్దు. మాంసం తినడానికి అలవాటుపడిన కుక్కలు ప్రజలపై, పశువులపై, గొర్రెలపై దాడులు చేస్తాయి. చనిపోయిన కోళ్లను గుంత తీసి అందులో వేసి ఆ తర్వాత సున్నం చల్లి పూడ్చాలి. మంట పెట్టి వాటిని కాల్చివేయాలి.

– చంద్రారెడ్డి, పశువైద్యుడు, రాజాపేట

క్లుప్తంగా

ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజయ్య



నియామకపత్రం అందిస్తున్న ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన సామకూర రాజయ్యను ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మండలంలోని జైకేసారం గ్రామానికి చెందిన కంచర్ల జంగయ్యను బ్లాక్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నియామకపత్రాలు అందజేశారు. వారి వెంట రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచంద్రం, నాయకులు బడేసాబ్, చాంద్‌పాషా, ముత్యాల గణేష్, తదితరులు ఉన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం



బీటీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మార్కండేయ దేవాలయం నుంచి తాళ్లసింగారం క్రాస్‌రోడ్డు వరకు నిర్మించనున్న బీటీరోడ్డు పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ్మగౌడ్, నాయకులు, స్థానికులు ముత్యాల భూపాల్ రెడ్డి, గోశిక రవి, గుర్రం వెంకటేశం, గోశిక నర్సింహ్మ, దేప రాజు, చెరుకు లింగస్వామి, చాంద్‌పాషా, కర్నాటి శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బోనకుర్తి రాజు,బద్రి రమేష్, శ్రీలత, లింగాల వర్దరాజు, ఊదరి సోమయ్య, జంగయ్య,గుడ్డేటి యాదయ్య, దాసరి శ్రీకాంత్, ఊదరి ప్రవీణ్, దాసరి రాఘవేంద్ర, శివాజీ, పిసాటి బాల్‌రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, నాయకులు ఎనుగు రవీందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, రామకృష్ణారెడ్డి, లింగస్వామి, లింగయ్య, విజయచారి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు కొనసాగుతున్నాయి. సోమవారం తహసీల్దార్ సి.లాల్‌బహదూర్ ధనుర్మాస ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వెండి యజ్ఞోపవీతాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, పూజారీ గోవర్ధనాచార్యులు, గోదాసు సుగ్రీవులు, కొంపల్లి సుదేష్, గంజి నరేష్, శీలా నాగభూషణం, సిందం లింగయ్య, కరుణాకర్, రాజశేఖర్, యాట విష్ణు, రమేష్, భాస్కర్, శ్రీధర్, కవిత, ఉమారాణి, బిల్వప్రియ, రాధిక పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమను రద్దు చేయాలని వినతి

రామన్నపేట : రామన్నపేటలో ఏర్పాటు చేయనున్న అంబుజా సిమెంట్ పరిశ్రమ రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని కోరుతూ పర్యావరణ పరిరక్షణ, అఖిలపక్షం నాయకులు అదనపు కలెక్టర్ వీరారెడ్డికి సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. రామన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను వ్యతిరేకించారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకముందే కంపెనీ ప్రతినిధులు భారీ యంత్రాలతో పనులు చేపట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, ఎండీ రెహాన్, ఊట్కూరి నర్సింహ, పల్లపు దుర్గయ్య, ఫజల్‌బేగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్‌లు నిర్మించాలి

భువనగిరిటౌన్ : జాతీయ రహదారిపై అండర్ పాస్‌లు నిర్మించాలని సీపీఐ అధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలో గల అనంతారం, రామకృష్ణాపురం, పట్టణంలోని సింగన్నగూడెం వెళ్లే గ్రామాలకు వెళ్లేందుకు జాతీయ రహదారిపై అండర్‌పాస్‌లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఆయా గ్రామాల పరిధిలో అండర్‌పాస్‌లు నిర్మించాలని డిమాండ్ చేశారు. వినతి ప త్రం అందజేసిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సోమన సబిత, సీపీఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, షర్ఫుద్దీన్ చొప్పరి సత్తయ్య, సుమన్ పాల్గొన్నారు.

కనులపండువగా పాండురంగస్వామి కల్యాణం



కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ పాండురంగస్వామి భజన మండలి స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని సోమవారం శ్రీ పాండురంగస్వామి, రుక్మిణీదేవిల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ శ్రీనివాస్ దంపతులు, భజన మండలి అధ్యక్షుడు చక్రాల నర్సింహ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహాన్నదానం చేశారు. రాత్రి పురవీధుల గుండా కోలాటాలతో స్వామిఅమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మార్కండేశ్వరస్వామి దేవాలయకమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, బోగ స్వామి, భజనమండలి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చక్రాల నర్సింహ, పుష్పాల నాగేశ్వర్, ఉపాధ్యక్షుడు భారత వెంకటేశం, సహాయకార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, కోశాధికారి కొంగరి పండరీనాథ్, యాదగిరి, సత్యనారాయణ, లక్ష్మయ్య, సీత అంజయ్య, గుండు వెంకటేశం, బి.యాదగిరి, సదానందం, రవీందర్, సోముల అశోక్, చిట్టిమల్ల లక్ష్మీనారాయణ, గుర్రం యాదగిరి, గోపాలకృష్ణ, జి. నాగేశ్వర్, దేవరకొండ అశోక్, బాలయ్య, బాలరత్నం, నరేందర్, చెరిపల్లి భాస్కర్, సిద్దేశ్వర్, గుర్రం కృష్ణ, భారత గిరివాసు, ఆడెపు బాలకృష్ణ, సీత పాండు, సీత నాగేశ్వర్ పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని వినతి

భువనగిరిటౌన్ : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐ టీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ ఉప కార్యాలయం అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిరుమల శ్రీను మల్లేష్ , ఉగ్గి బాలరాజు , సంపత్ కుమార్, కుమార స్వామి, ఉపేందర్, మహేష్, శ్రీకాంత్, చంద్రయ్య, జంగయ్య, చంద్రయ్య, మైసయ్య, లింగస్వామి పరశురాములు, కుమారస్వామి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలులో ప్రభుత్వం విఫలం

రామన్నపేట : ఎస్సీ వర్గీకరణ అమలులో ప్రభుత్వం విఫలమైందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఈర్లపల్లి మల్లయ్య, మండల ఇంచార్జ్ నల్ల స్వామి ఆరోపించారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ నకిరేకంటి సతీష్, గట్టు యాదయ్య, , కందాల దేవేందర్, వంగాల మారయ్య, బొడ్డు రాములు, చినలచ్చి సైదులు, నల్ల రమేష్, బి.నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమ పథకాలను వివరించాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ విమల

మోత్కూరు: వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్ర స్థాయిలో వివరించాలని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమలావెంకటేశ్వర్లు గౌడ్ కోరారు. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం తొలి సమావేశం సోమవారం స్థానిక కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు శాలువాతో చైర్‌పర్సన్‌ను సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడారు. సమావేశంలో వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు గూడెపు కుమార్, పాషం వినోద, పోచం జగన్, బొడిగె నర్సింహ, ఎం.డి.సమీర్, వనం బాలకృష్ణ, బాలెంల విద్యాసాగర్, కొంపెల్లి లలిత, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, చిత్తలూరి సోమయ్య, సోమ వెంకటేశ్వర్లు, బుస్సా రవి, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్, గుర్రం కవిత, వ్యవసాయ శాఖ ఏడీ పద్మావతి, మార్కెట్ కార్యదర్శి ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



చిన్నకొండూర్‌లో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

చౌటుప్పల్ రూరల్: పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని పంచాయతీ కార్మికుల యూనియన్ మండల కార్యదర్శి మాంద్ర శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని గ్రామ పంచాయతీల వద్ద పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు కొన్ని నె లలుగా జీతాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సీ ఐటీయూ మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్, మండల అధ్యక్షుడు గుడ్డెటి పాపయ్య, కార్మికులు రోడ్డ రమేష్, మల్లేష్, వేణు, యాదమ్మ, పాపయ్య, లింగస్వామి, వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



భూదాన్‌పోచంపల్లి : రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట: రైతు భరోసా రూ. 15 వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి రూ. 12 వేలు ఇస్తామని రైతులను మోసం చేసిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, సీనియర్ నాయకులు మిట్ట వెంకటయ్యగౌడ్, ఆరె శ్రీధర్‌గౌడ్, గుండ్లపల్లి వెంకటేష్‌గౌడ్, కాంటేకార్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా సాయాన్ని తగ్గించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సోమవారం స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, బత్తుల శ్రీశైలంగౌడ్, ముత్యాల మహిపాల్‌రెడ్డి, జి.మల్లేశ్‌గౌడ్, సోముల మాధవరెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, కర్నాటి అంజమ్మ, గుండు రాజేశ్వరీ, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, బలరాం, కిరణ్, సీత శ్రవన్, కొయ్యడ నర్సింహ, రంగ విశ్వనాథం, మన్నె పద్మారెడ్డి, పర్నె మల్లారెడ్డి గోడళ్ల ప్రభాకర్, జినుకల యాదగిరి, వెంకటేశ్‌గౌడ్, రోషన్, జెన్నయ్య, బాలచంద్రం, మక్బూల్, వంగూరి పెంటయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి



వలిగొండ : రాస్తారోకో చేస్తున్న నాయకులు

వలిగొండ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.15 వేల ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఎకరాకు రూ.12 ఇస్తామని ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకన్న, సురకంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్,పనుమటి మమతా నరేందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, గుండు శేఖర్ రెడ్డి, మద్దెల మంజుల, డేగల పాండు,ఎండి అఫ్రోజ్, కొండూరు వెంకటేష్, అయిటిపాముల సత్యనారాయణ, ప్రభాకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాధులు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని 29వ వార్డు తాతానగర్‌లోని శ్మశానవాటికలో ముదిరాజ్ కులస్తుల సమాధులను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం కలెక్టర్, ఏసీపీలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నర్సింహ, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాగంటి నర్సింహ, నాయకులు గుర్రాల మల్లేష్, గంగపుత్ర సంఘం నాయకుడు నర్ల నర్సింగ్ రావులు మాట్లాడుతూ తాతానగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా శ్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకునేందుకు కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే శ్మశానవాటికలో గల ముదిరాజ్ కులస్తుల సమాధులను కూల్చివేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గుర్రాల శ్రీనివాస్, గుర్రాల దశరథ, ఏలూరు బిక్షపతి, జిన్న కృష్ణ, గుర్రాల కిష్టమ్మ, గుర్రాల శ్రీనివాస్, గుర్రాల శివ నాగేందర్, గుర్రాల నాగరాజు, లక్ష్మయ్య, శ్రీశైలం, వెంకటేష్ పాల్గొన్నారు.

దాసరి సోమయ్య సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న రామకృష్ణారెడ్డి

మోత్కూరు: ప్రజా నాట్య మండలి కళాకారుడిగా, బీఆర్‌ఎస్ పార్టీ అనుబంధ కార్మిక విభాగం జిల్లా నాయకుడిగా దాసరి సోమయ్య అందించిన సేవలు మరువలేనివని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మోత్కూరుకు చెందిన దాసరి సోమయ్య (50) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని కంచర్ల రామకృష్ణా రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, రమేష్, దండ్ల కళ్యాణ్, నల్ల ప్రభాకర్, కనుకు రాజు, మన్నె భీమయ్య, మత్స్యగిరి, నర్సయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

కట్కూరి రామచంద్రారెడ్డికి నివాళి



కట్కూరి దంపతుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న కూనంనేని సాంబశివరావు

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో సోమవారం కట్కూరి రామచంద్రారెడ్డి వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. కట్కూరి దంపతుల విగ్రహాలకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, చెక్క వెంకటేష్, కళ్లెం కృష్ణ, చొడబోయిన కనకయ్య, మహేందర్, రవి, ఆంజనేయులు, పరుశరాములు, రాజు పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

మోత్కూరు: పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బింగి భిక్షపతి, జిల్లా అధ్యక్షుడు చిరందాస్ ధనుంజయ్య అన్నారు. సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం వారు మోత్కూరులో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక సంఘం అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, పాశికంటి లక్ష్మీనర్సయ్య, జిల్లా అధ్యక్షుడు జెల్ది రాములు, నాయకులు పెండెం శ్రీనివాస్, కూరపాటి రాములు, సత్యనారాయణ, పసునూరి యాదయ్య, సోముల రమేష్, రామచంద్రు, కరుణాకర్, ముశం శ్రీను, పోచం రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా కోటేశ్వర్



కోటేశ్వర్‌ను సన్మానిస్తున్న ఇమ్మడి మల్లప్ప

మోటకొండూర్: వీరశైవ లింగాయత్ లింగబలిజ సమాజం మండల నూతన అధ్యక్షుడిగా చందేపల్లి గ్రామానికి చెందిన ఆకుల కోటేశ్వర్ సోమవారం ఎన్నికయ్యారు. మోటకొండూర్ మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఇమ్మడి మల్లప్ప, కోశాధికారి సంకూరి వీరకుమార్ సమక్షంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కోతులపురం మహాలింగయ్య, ఉపాధ్యక్షులుగా గోశెట్టి వీరేశం, గంగ సాయి చరణ్, ప్రధాన కార్యదర్శిగా గోదుమల శివకుమార్, సహాయ కార్యదర్శిగా గంగా శివ ప్రసాద్, కోశాధికారిగా కోతులపురం బసవేశ, కార్యవర్గ సభ్యులుగా గోశెట్టి అనూష, గోదుమల శోభ, కోతులపురం ఈశ్వరమ్మ, ఆకుల రమ్య ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని సన్మానించారు.

విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ యాదయ్య

చౌటుప్పల్: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలని చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్‌ఐ యాదయ్య అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో సోమవారం పదో తరగతి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించి న అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడా రు. మైనర్లు వాహనాలు నడపొద్దన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్‌ఐ వై.రాంరెడ్డి, పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, హెడ్‌కానిస్టేబుల్ జైపాల్‌రెడ్డి, కానిస్టేబుల్ వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హామీలు అమలు చేయాలి

గుండాల : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రాజు, పి.అంజయ్య, ఎండీ.ఖలీల్, బత్తిని భిక్షం పాల్గొన్నారు.

రైతు సంఘం సభ్యత్వ నమోదు

మోటకొండూర్: మండల కేంద్రంలో సోమవరాం తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వంగపల్లి సాయిలు, కొల్లూరి శ్రీహరి, గాజుల శ్రీనివాస్, చీరాల ఉపేందర్, నరసింహ, పద్మనాథం తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బంగారు పతకాలు

ఆలేరురూరల్ : హైదరాబాద్‌లోని జీడిమెట్లలో సోమవారం జరిగిన జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే, తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ఆలేరు పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలు సాధించారు. స్పారింగ్ విభాగంలో సీహెచ్ సంజయ్, అవంతిక, కటాస్ విభాగంలో ఆదిత్య, మణి తేజ్, సాజన్‌కుమార్, శ్రీనిధి, సాయి గణేష్‌లు బంగారు పతకాలు సాధించారు. కాగా మాస్టర్ డి.శ్రీను గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన షేక్ అమీనా ఇటీవల గుండెపోటుతో మృతిచెందింది. సోమవారం మృతురాలి కుటుంబాన్ని భారత్ యువజన సంఘం సభ్యులు పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శనిగారం పాండు, షబ్బీర్, సుర్వి రాము, కర్రెవాల శ్రీశైలం, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, అర్జున్, శెట్టి సతీష్, జనార్దన్, శ్రీమన్నారాయణ, జింక శివ, చరణ్, బీమగాని నరేశ్, సంతోష్‌శర్మ పాల్గొన్నారు.

వైభవంగా ఇరుముడి మహోత్సవం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కాలం పాటు నియమాల మాలతో కఠిన దీక్షలు చేసిన అయ్యప్ప దీక్షాధారులు గురు స్వాములచే ఇరుముడిలను కట్టుకుని శబరిమలకు బయలుదేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కర్రె విజయ, కర్రె వీరయ్య పాల్గొన్నారు.

మోత్కూరు: మండలంలోని పాటిమట్ల గ్రామంలో అయ్యప్ప మాలధారులు సోమవారం ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మజ్జిగ మధు, గనగాని యాదగిరి, అయ్యప్ప స్వాములు బండి నర్సిరెడ్డి, రచ్చ సంజీవ రెడ్డి, గనగాని రాజేష్, మర్రి పరమేష్, చల్లా రామచంద్రు, సాయికిరణ్ పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విజిన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు తరగతి చదువుతున్న విద్యాల్థులు ఆన్‌లైన్‌లో రూ.100 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖస్తు చేసుకోవడానికి కి ఫిబ్రవరి 1వరకు గడువు ఉందన్నారు. ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన నాయకులు

యాదగిరిగుట్ట: మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన యాదవ సంఘం నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర్ల సతీష్, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, నక్క చిరంజీవి, ఆకుల నరేష్, శ్రీరామ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లైజన్ అధికారికి ఆలయం నుంచి జీతం చెల్లించడం సరికాదు

యాదగిరిగుట్ట : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)ని సందర్శించే తెలంగాణ భక్తుల సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం నియమించిన లైజన్ ఆఫీసర్‌కు యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి జీతం చెల్లించడం సరికాదని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అన్నారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో లైజన్ ఆఫీసర్‌గా నియమించిన వారికి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి రూ.1లక్ష జీతం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ అధికారులు జీఓ విడుదల చేయడం తగదన్నారు. లైజన్ అధికారికి రాష్ట్ర ప్రభుత్వమే జీతం చెల్లించాలన్నారు. దేవాలయాలను అభివృద్ధి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని విమర్శించారు. ఈ సమావేశంలో స్టేట్ కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు బందారపు మల్లేష్, పట్టణ ఓబీసీ అధ్యక్షుడు మందోజి నరేష్, బెలిదే అశోక్, లెంకలపల్లి శ్రీనివాస్, మిట్ట వీరేష్, వాల్మీకి అజయ్, ఆలేటి కర్ణ, సూదగాని శివ, వంగ శ్రీకాంత్ పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల

భువనగిరి : పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు చీలుగూరి సత్తిరెడ్డి, రత్నపురం శ్రీనివాస్, శీలం క్రాంతిరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ నెల 12న జరగనున్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిట్టా అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, దండేబోయిన నవీన్, దర్గాయి గణేష్, నర్సింహ్మ, శంకర్, అర్జున్‌రెడ్డి, సతీష్, నీలబాను, రాజు యాదవ్, వంశీ, వేమన్‌రెడ్డి, యాస సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

వనం వజ్రమ్మకు నివాళి

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన యూటీఎఫ్ రాష్ట్ర మాజీ నాయకుడు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ మాతృమూర్తి వనం వజ్రమ్మ (95) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. ఆమె మృతదేహానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు కొండమల్లు నర్సింహ నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గంజి మురళి, నరహరి, దామోదర్‌రెడ్డి, చంద్రయ్య, యాదగిరి, వెంకటనర్సు, యాదిరెడ్డి, యాదయ్య, కనకయ్య, అంజయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.